# 5

## మూల వాక్యము: మత్తయి 26:20-29

# ప్రభువు రాత్రి భోజనమును స్థాపించుట

యేసు సిలువ వేయబడక మునుపు ఆయన మార్గమందు సమరయ గుండా గలిలయనుండి యెరూషలేముకు వెళ్ళుచుండగా, ఆయన ఒక పట్టణమునకు వచ్చి పదిమంది కుష్ఠరోగులను స్వస్థపరచెను (లూకా 17:11-19). చాలా బోధలు చేసిన తర్వాత ఆయన యూదయకు వెళ్ళెను (మార్కు 10:1). యెరికో గుండా ప్రయాణించుచు (మార్కు 10:46), ఆయన బేతనియ వెళ్ళువరకు ప్రయాణమును కొనసాగించెను (లూకా 19:11). ఇది జరిగిన వెంటనే, ఆయన గాడిదపిల్ల మీద యెరూషలేములోనికి ఊరేగింపుగా వెళ్ళెను (మార్కు 11:1-11; లూకా 19:29-44), అక్కడ రూకలు మార్చువారిని ఆయన దేవాలయమునుండి వెళ్ళగొట్టెను (మార్కు 11:15-18). కుష్ఠరోగియైన సీమోను ఇంట, ఆయన భూస్థాపన నిమిత్తము ఒక స్త్రీ ఆయనను జటామాంసి అత్తరుతో అభిషేకించెను (మార్కు 14:3-9). ఆయన ప్రతి దినము రాత్రి ఒలీవల కొండకు వెళ్ళుచూ పగలు యెరూషలేముకు వచ్చుచుండెను (లూకా 21:37, 38).

మత్తయి 26:1, 2లో పస్కాపండుగకు రెండు రోజులు ముందుగా తనకు సంభవించబోవు మరణమును గురించి ఆయన తన శిష్యులకు తెలియజేసెను. ఇది జరిగిన వెంటనే ఆయనను పట్టుకొని చంపవలెనని నిశ్చయించుకొనిన ప్రధాన యాజకులు మరియు పెద్దలతో ముప్పది వెండి నాణ్యములకు ఆయనను అప్పగించుటకు యూదా బేరము కుదుర్చుకొనెను (మత్తయి 26:14-16; లూకా 22:1-6).

### పస్కా

> పులియని రొట్టెల పండుగలో మొదటి దినమున వారు పస్కాపశువును వధించునప్పుడు, ఆయన శిష్యులు-నీవు పస్కాను భుజించుటకు "మేమెక్కడికి వెళ్ళి సిద్ధపరచవలెనని కోరుచున్నావని ఆయన నడుగగా?" (మార్కు 14:12).
>
> యేసు పేతురును యోహానును చూచి - "మీరు వెళ్ళి మనము భుజించుటకై పస్కాను మనకొరకు సిద్ధపరచుడని" వారిని పంపెను. వారు - మేమెక్కడ సిద్ధపరచగోరుచున్నావని ఆయనను అడుగగా? ఆయన - ఇదిగో మీరు పట్టణములో ప్రవేశించినప్పుడు నీళ్ళకుండ మోసికొనిపోవుచున్న యొకడు మీకు ఎదురుగావచ్చును; అతడు ప్రవేశించు ఇంటిలోనికి అతని వెంట వెళ్లి - నేను నా శిష్యులతో కూడ పస్కాను భుజించుటకు విడిది గది యెక్కడనని బోధకుడు నిన్నడుగుచున్నాడని యింటి యజమానునితో చెప్పుడి. అతడు సామగ్రిగల యొక గొప్ప మేడగది మీకు చూపించును; అక్కడ సిద్ధపరచుడని వారితో చెప్పెను. వారు వెళ్ళి ఆయన తమతో చెప్పినట్టు కనుగొని పస్కాను సిద్ధపరచిరి (లూకా 22:8-13).

#### ప్రభువు రాత్రి భోజనపు రోజు

యేసు పస్కా భోజనపు రోజు తరువాత ప్రభువు రాత్రి భోజనమును స్థాపించెనని

పండితుల మధ్య వాగ్వివాదము జరిగినది. సమాంతర సువార్తలకు యోహాను సువార్తలోని విషయాలు భిన్నంగా ఉన్నాయని కొందరి అభిప్రాయం.

ప్రభువు రాత్రి భోజనమును అర్థము చేసికొనుటకు అవసరము లేని, ఆసక్తికర విషయము, పాత నిబంధన పస్కాపండుగను పులియని రొట్టెల పండుగను వేరుచేసెననునది (లేవీయకాండము 23:5, 6; సంఖ్యాకాండము 28:16, 17). మొదటి నెల పదునాలుగవ దినమున గొఱ్ఱెపిల్లను వధించుటయు తినుటయు పస్కాపండుగలో జరుగును (నిర్గమకాండము 12:3-8; సంఖ్యాకాండము 9:2-5). పదునైదవ దినమున, పులియని రొట్టెల పండుగ ప్రారంభమౌతుంది. అది ఏడు రోజులు జరుగుతుంది.[1]

క్రొత్త నిబంధన కాలానికి, ఈ రెండు పండుగలు ఒకేరోజున ఆచరించబడేవి (మార్కు 14:1ఎ, 12ఎ). ఇది యోహాను సువార్తను సమాంతర సువార్తలతో సమన్వయ పరచు సమస్యను వివరిస్తుంది కాబోలు.

మరొక విషయము ఏమనగా యూదుల కాలముకంటె రోమా కాలాన్ని ఉపయోగించాడు. యోహాను సువార్త మార్కు సువార్తతో విభేదిస్తుంది. ఉదాహరణకు - పిలాతు ఆరు గంటలకు యూదులు యేసును సిలువ వేయుటకు ఒప్పుకొనెనని యోహాను వ్రాసెను (యోహాను 19:14), కాని యేసు తొమ్మిది గంటలకు సిలువవేయబడెనని మార్కు చెప్పెను (మార్కు 15:25).

"మొదటి శతాబ్దం చివరన యోహాను ఎఫెసులోనుండి వ్రాయుచు అప్పటి రోమీయులు లెక్కించు కాలాన్ని అనగా మనవలె అర్థరాత్రినుండి మధ్యాహ్నంవరకు లెక్కించాడు."[2] యోహాను ఈ కాల పద్ధతిని ఉపయోగించాడని అంగీకరించుట వలన అతని సువార్తను యితర సువార్తలతో సమన్వయపరచుట సులువుగా ఉండెను. యిది నిజము కానియెడల సువార్త వివరణలను సమన్వయ పరచుట సాధ్యం కాదు.

> ఆఖరి రాత్రి భోజనము పస్కా భోజనమా కాదా అనే విషయమును గూర్చి పండితులు వాదిస్తారు ... సంగ్రహ సువార్తలు పస్కా భోజనమేనని అంటున్నాయి (మత్తయి 26:17), అయితే యోహాను 19:14. దీనిపై అనుమానమును కలిగిస్తుంది. యితర సువార్తల పారంపర్యముతో యోహాను సువార్త వాక్య భాగ విభేదించడం లేదు. "పస్కా సిద్ధపరచు దినము" (RSV) ను "పస్కా సిద్ధపరచువారమని" (NIV) గ్రహించినయెడల ఈ విభేదమును తొలిగించవచ్చు. ఈ సందర్భమును అనుసరించి, "పస్కా సిద్ధపరచు దినము" అనగా శుక్రవారం, ప్రతి వారపు సబ్బాతు దినమునకు అది సిద్ధపాటు దినము. "పస్కా" అను పదం యిక్కడ పులియని రొట్టెల వారపు పండగను సూచించున్నది. అప్పటినుండి పస్కాను ఒక వారపు పండుగ అనే పదముతో పర్యాయ పదంగా ఉపయోగించారు.[3]

సద్దూకయ్యులు అనుసరించిన పద్దతిలో యోహాను రోమా కాలమానాన్ని ఉపయోగించుచు ఈ ఆచరించు దినము విషయమైన విభేదాన్ని తొలగించే వివరణను ఇస్తున్నాడు.

> నిస్సా 14 మధ్యాహ్న సమయం పస్కా పశువును వధించు సాధారణమైన సమయమందు యేసు సిలువ వేయబడ్డాడు. నిస్సా 14వ కాలమానము గురువారం అస్తమయముతో ఆరంభించి శుక్రవారం అస్తమయముతో ముగిస్తుంది. ఇది పశువును వధించే సాధారణమైన సమయం, అయితే దేవాలయపు అధికారులు ఇతర కాల పట్టికను అనుసరించే వారితో రాజీపడినట్లు కన్పిస్తుంది మరియు గురువారం మధ్యహానమందు పశువును వధించుటకు

సమ్మతించేవారు. ఈ వ్యత్యాసము యేసును నిందించేవారు ఎందుకు పస్కా భోజనమును భుజించ లేదో వివరిస్తుంది (యోహాను 18:28). వారు నిస్సా పదిహేనున అస్తమయ ప్రారంభ సమయములో శుక్రవార సాయంత్రం ఆచరించేవారు.[4]

యూదుల దినము ఆరంభమైన వెంటనే ప్రభు రాత్రి భోజనపు ఆచరణ ఆరంభమైనది (మత్తయి 26:20; మార్కు 14:17) రోమా కాలక్రమ లెక్కను బట్టి ఇది గురువారం సాయంకాలం 6:00 గంటల తర్వాత సమయమై యుండవచ్చు. మరుసటి ఉదయం, పది గంటల తర్వాత యేసు సిలువవేయబడెను.

శుక్రవారమున సబ్బాతు దినమునకు ముందే యేసు సిలువ వేయబడెను (మార్కు 15:42, 43; లూకా 23:46, 54; యోహాను 19:14, 30, 32). "సబ్బాతు గడచిన తర్వాత" ప్రాతఃకాలపు ఉదయాన – ఆదివారమున, వారంలో మొదటి దినమున – కొంతమంది స్త్రీలు సమాదిదగ్గరకు వెళ్ళి "ఆయన లేచెను" అనే ఆశ్చర్యకరమైన వార్తను విన్నారు (మత్తయి [28]:1, 6; మార్కు 16:2, 6; లూకా 24:1, 6; యోహాను 20:1).[5]

## ప్రభువు రాత్రి భోజన సన్నివేశం

ఈ పస్కా భోజనము యేసుకు ప్రాముఖ్యమైయుండెను:

ఆ గడియ వచ్చినప్పుడు ఆయనయు ఆయనతో కూడ అపొస్తలులును పంక్తిని కూర్చుండిరి. అప్పుడాయన – నేను శ్రమపడకమునుపు మీతోకూడ ఈ పస్కాను భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని (లూకా 22:14, 15).

ఆయన ముఖములోను గొంతులోను సంభవింపబోవు మరణపు ఒత్తిడి మరియు ఒడిదుడుకు బహుశా కన్పించియుండవచ్చును. ఆయన బహు దుఃఖములో మునిగియున్నాను, శ్రమ అనే బాప్తిస్మమును *"sunecho"* (లూకా 12:50) సమీపించుచున్నప్పుడు, అది అనగా, సిలువలో పొందుబోవు బాధను ముందుగా తెలుసుకొని చెప్పాడు. "మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది" (మత్తయి 26:38ఎ) అని యేసు గెత్సెమనె తోటలో చెప్పాడు. ఆయన ఏకాగ్రతగా వేదనపడి ఆతురముగా ప్రార్థన చేయగా నేలనపడుచున్న చెమట రక్తపు బిందువులవలె ఆయెను (లూకా 22:44).

యేసు మరియు అపొస్తలులు పస్కాను భుజించునప్పుడు, నిలువుగా కూర్చునే బదులు, యేసు మరియు అపొస్తలులు బల్లయొద్ద పంక్తిని ఆధునిక ఆచార పద్ధతిలో కూర్చుండిరి. యోహాను యేసు రొమ్మున ఆనుకొనెను (యోహాను 13:23). ఈ పని మరియు ఆయన వాక్యములు ఆయన అపొస్తలులతో కలిసి భోజనము చేయవలెననే కాంక్షను (లూకా 22:15), వారి కొరకైన ఆయన ప్రేమను ప్రత్యక్షపరచుచున్నవి (యోహాను 13:1), మరియు వారిని వ్యక్తిగతముగా బలపరచే కోరికను తెలియజేయుచున్నది (మత్తయి 26:40).

యేసు మరియు అపొస్తలులు పస్కాను ఆచరించడంలో యూదుల క్రమ పద్ధతిని అనుసరించారు కాబోలు. యిందులో ఆచార విధిగా ఉపయోగించు నాల్గు గిన్నెల పద్ధతి కూడా చేరియుండవచ్చు. "అనేక విరామ కాలం తరువాత నాల్గు గిన్నెల ద్రాక్షారసమును, ఆనందమునకు చిహ్నముగా వినియోగించేవారు."[6] ఆ నాలుగు గిన్నెలును గురించి పండితులు ఈ విధముగా వర్ణించిరి:

- ప్రాథమికముగా – కృతజ్ఞతలు తెలియజేయు ప్రార్థన మరియు మొదటి గిన్నెలోనిది త్రాగిన తరువాత ఆకుపచ్చిక, చేదు పచ్చికను (ఐగుప్తు బానిసత్వమును జ్ఞాపకము చేసుకొనుటకు), మరియు పండ్లపులుసును తింటారు. కుమారుడు తన తండ్రిని పస్కాను గురించి అడుగగా తండ్రి జవాబు చెప్పాడు.
- ప్రార్థనా ప్రకరణము – పస్కా కథ వివరించబడేది, పాల్గొన్న వారు కీర్తనలు 113 మరియు 114 పాడుతారు (the little *hallel*), తదుపరి రెండవ గిన్నె పంచుతారు.
- భోజనము – దీవించు ప్రార్థన చేయబడును, తర్వాత పులియని రొట్టెలు మరియు గొఱ్ఱెపిల్లను భుజించుట. గొఱ్ఱెపిల్లను పూర్తిగా భుజించిన తర్వాత మూడవ గిన్నె (ఆశీర్వచనపు పాత్ర) అందిచబడుతుంది.
- ముగింపు – 115:1–18 (the great *hallel*), పాడిన తర్వాత, ప్రజలు నాలుగవ గిన్నెను త్రాగుతారు.

**ఒక క్రొత్త జ్ఞాపకార్థ పండుగ (లూకా 22 చదువుము)**

అపొస్తలులతో పస్కాను భుజించిన తర్వాత యేసు ప్రభువు రాత్రి భోజనమును, పులియని రొట్టెను, మరియు ద్రాక్షారసమును ఉపయోగించి స్థాపించెను. లూకా 22:17లో యేసు ఉపయోగించిన గిన్నె పస్కాలోని రెండవ గిన్నె, మరియు అది లూకా 22:20లో తెలిపెనని కొందరు విశ్వసిస్తారు – అది ప్రభువు రాత్రి భోజనమును స్థాపించునప్పుడు యేసు ఉపయోగించాడు – అది నిజముగా మూడవ పస్కా గిన్నె. "(నూతన నిబంధనుండి) యేసు మూడవ ద్రాక్షా గిన్నె. సంబంధముతో ప్రభువు రాత్రి భోజనమును స్థాపించెనని స్పష్టముగా తెలియజేస్తుంది, అది పస్కా భోజనము తర్వాత వచ్చెను."[7]

> ఈ గిన్నె [మూడవ గిన్నె, ఆశీర్వాదపు పాత్ర] యూదులలో సాంప్రదాయకమైన పస్కా భోజనములోని భాగము. భోజన సమయములో పాల్గొనువారు పాత్రను నాల్గుసార్లు తీసుకొనడంలో ఇది మూడో సారిది. సంప్రధాయంగా నిర్గమకాండము 6:6, 7లో చేయబడిన దేవుని నాలుగు వాగ్దానాలలో ఇది మూడవ దానికి సంబంధించిన మూడవ గిన్నె … విమోచన కొరకు యేసు చిందించు రక్తమునకు ఇది సూచనయైయున్నది …[8]

యేసు గిన్నెతో ఏమి చేశారో మత్తయి, మార్కు, లూకా సువార్తలలో ఒకే విధముగా రికార్డు చేయబడెను; కాని రొట్టె ఇవ్వక ముందే గిన్నెను ఉపయోగించెనని లూకా తెలియజెస్తుంది (లూకా 22:18, 19).

ఇవ్వబడిన వాస్తవాలను ఆధారముచేసుకొని లూకా ఖచ్చితముగా విచారించి ఏమి రికార్డు చేశాడో అది ఈ క్రిందిదై యుండవచ్చు:

- యేసు గిన్నె ఎత్తుకొని (బహుశా ఇంతకుముందు తెలుపని, అయితే పస్కాలో ఉపయోగించిన గిన్నె) కృతజ్ఞతాస్తుతులు చెల్లించెను (17ఎ వచనం).
- ఆయన అప్పుడు (*diamerizo*) మీరు దానిలోనిది పంచుకొనుమని అపొస్తలులకు చెప్పెను (17బి వచనం). "పంచుకొను" అనే పదమునకు "భాగములుగా చేయండి"[9]

అని అర్థము. గిన్నె తీసుకున్న వెంటనే బహుశ వారు దీనిని చేసియుంటారు[10] మరియు వారి చిన్న గిన్నెలలోనికి పోసుకొనియుంటారు.

- ఆ సమయంలో వారిని త్రాగమని చెప్పలేదు.
- తరువాత, దేవుని రాజ్యము వచ్చువరకు దానిని త్రాగనని చెప్పెను (18 వచనం).
- దాని తర్వాత ఆయన రొట్టెపట్టుకొని, ఆశీర్వదించి, వారికి దానిని ఇచ్చెను, వారు దానిని భుజించిరి (19 వచనం).
- ఆయన అప్పుడు "ఆ గిన్నె" పట్టుకొని (అది అంతకుమునుపు "ఒక గిన్నెకు" అని ప్రస్తావించబడెను) దాని కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెను ఆ గిన్నె నుండి ద్రాక్షారసమును వారి గిన్నెలలో పోసుకొన్నారు (20 వచనం).
- దానిని అనుసరించి, వారిని త్రాగమని చెప్పి, ఈ ద్రాక్షారసము ఆయన రక్తము వలనైన క్రొత్త నిబంధన అని చెప్పెను (20బి వచనం; మత్తయి 26:27).
- బహుశ వారు అప్పటికే వారి గిన్నెలలో పోయబడిన ద్రాక్షారసమును ఏకీభవించి అపొస్తలులు త్రాగిరి.

## ఎవరు ఉండియున్నారు

మూడు వివరణలు అన్నీ, పన్నెండుమంది అపొస్తలులు పస్కా భోజనములో ఉండియున్నారని తెలుపుచున్నాయి:

> సాయంకాలమైనప్పుడు ఆయన పండ్రెండుమంది శిష్యులతో కూడ భోజనమునకు కూర్చుండెను (మత్తయి 26:20).
>
> సాయంకాలమైనప్పుడు, ఆయన తన పండ్రెండుమంది శిష్యులతో కూడ వచ్చెను (మార్కు 14:17).
>
> ఆ గడియ వచ్చినప్పుడు ఆయనయు ఆయనతో కూడ అపొస్తలులును పంక్తిని కూర్చుండిరి (లూకా 22:14).

ప్రభువు రాత్రి భోజనము తర్వాత యూదా రాత్రివేళ బయటకు వెళ్ళెను (యోహాను 13:2-4, 30). అతడు వెళ్ళిన తర్వాత, యేసు మిగిలిన పదకొండు మంది అపొస్తలులతో విస్తారముగా మాటలాడెను (యోహాను 13:31-16:33).

తెలుసుకొనవలసినదేమనగా, యేసు అపొస్తలులకు యిచ్చిన ఉద్దేశమును బట్టి అపొస్తలులు మాత్రమే ఉన్నారని గ్రహించుట ప్రాముఖ్యమైనది. ఆయనను వెంబడించినవారందరికి కాదు అపొస్తలులకు పరిశుద్ధాత్మ ప్రేరేపణ వాగ్దానమును చేయబడెను (యోహాను 14:17, 26; 15:26, 27; 16:7, 13) మరియు ఆయన సందేశము అంతటిలో ఆయన "మీరు" మరియు "మీకు" అని వారితో మాట్లాడుతున్నారు (14:7-20, 25-31; 15:3-5, 19, 26, 27; 16:1, 2, 4-7, 10, 12-17, 19, 20, 22-28, 31-33). ఆయన ఇతరులను గురించి చెప్పినప్పుడు "ఎవడును" (యోహాను 14:6; 15:13), "వాడు" అని (యోహాను 14:12, 21, 24; 15:5, 6, 12, 23), మరియు "ఎవరైన" మరియు "వారికి" అని చెప్పెను (యోహాను 15:20-22, 24; 16:2, 4, 9).

యేసు ఇతరులతో వివిధ సందర్భములలో చేసిన వాగ్దానము తప్ప ఈ వాగ్దానము

అపొస్తులులకు మాత్రమే చేసెను. పౌలుతో సహా, అపొస్తులులు, క్రొత్త నిబంధన ప్రవక్తలు మాత్రమే బయల్పాటును పొందిరి (ఎఫెసీయులకు 3:3-5).

ఈ క్రింది వాక్యములు యేసు యోహాను 14-16 అధ్యాయాలలో అపొస్తులులతో మాత్రమే మాట్లాడెనని తెలియజేస్తాయి.

- మీ హృదయములు కలవరపడనియ్యకుడని, దుఃఖపడనియ్యకుడని వారికి ఆయన చెప్పెను (యోహాను 14:1, 27; 16:6, 22).
- వారు మొదటనుండి యేసుతో ఉన్నవారు (యోహాను 14:25; 15:27).
- సంగతి జరుగక మునుపే ఏమి జరుగుతుందో ముందుగనే ఆయన వారితో చెప్పెను (యోహాను 14:29; 16:4).
- వారితో విస్తరించి మాట్లాడతానని అనుకొనవద్దని ఆయన చెప్పెను (యోహాను 14:30).
- తండ్రివలన వినిన సంగతులనే ఆయన తెలిపెనని వారితో చెప్పెను (యోహాను 15:15).
- వారు సమాజ మందిరములలోనుండి వెలివేయబడుదురని, చంపబడుదురని వారిని ఆయన హెచ్చరించెను (యోహాను 16:2).
- ఆయన ఎక్కడికి వెళ్ళుచున్నాడో అడుగవద్దని చెప్పెను (యోహాను 16:5).
- కొంచెము కాలమైన తరువాత ఆయనను చూడరని, మరికొంచెము కాలము తరువాత మరల చూచెదరని చెప్పెను (యోహాను 16:16-19).
- ఆయన వారితో గూఢార్థముగా మాటలాడెను (యోహాను 16:25).
- వారు ఎవరి ఇంటికి వారు చెదరిపోతారని చెప్పెను (యోహాను 16:32).

సంఘమునకు పునాదులైన (ఎఫెసీయులకు 2:20), అపొస్తులులకు ప్రవక్తలకు యేసు బోధను ఆత్మ బయలుపరచాడు (ఎఫెసీయులకు 3:5). అపొస్తులులు ఎవరి మీద చేతులుంచిరో వారిమీదికి పరిశుద్ధాత్మ అనుగ్రహించబడెను (అపొస్తులుల కార్యములు 8:18; 19:6). పౌలు సూచించినట్టు అపొస్తులులకు ప్రత్యేకమైన వరములుండెను: "సూచకక్రియలను, అద్భుతములను మహత్కార్యములను చేయుటవలన, అపొస్తులునియొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను" (2 కొరింథీయులకు 12:12).

పరిశుద్ధాత్మ అపొస్తులులకు, ప్రవక్తలకు ప్రేరేపణ మరియు శక్తిని అనుగ్రహించుట ద్వారా యేసు బోధలు సరిగ్గా భద్రపరచబడెనను నిశ్చయతను యిస్తున్నది. ఆయన వారికి సమస్త సంగతులను బోధించెను, వారికి బోధించిన వాటిని జ్ఞాపకం చేసెను (యోహాను 14:26), సర్వ సత్యములోనికి వారిని నడిపించెను (యోహాను 16:12, 13).

ప్రభు రాత్రి భోజనము సమయంలో ఎవరు యేసుతో ఉండిరో వారికి ఈ వరములు వాగ్దానము చేయబడెను. ఆ వరములను అపొస్తులులు ఎవరి మీద హస్త నిక్షేపన చేతురో వారికి అనుగ్రహించబడును.

## శిష్యుల పాదములను కడుగుట

ప్రభువు రాత్రి భోజనము తరువాత తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునని అపొస్తలులలో వివాదము ప్రారంభమాయెను. పరిచర్య చేయువాడే గొప్పవాడని వారికి యేసు వివరించెను (లూకా 22:24-27; చూడు యోహాను 13:3-17).

ఆయన జవాబును ఉదహరించుటకు, యేసు భోజన పంక్తినుండి లేచి (యోహాను 13:1-4ఎ), ఒక తువాలు నడుమునకు కట్టుకొనెను, ఆయన శిష్యుల పాదములను కడిగెను (యోహాను 13:4బి-10). ఆయన పాదములు కడుగుట పూర్తి చేసిన తర్వాత ఈలాగు చెప్పెను.

> నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని. దాసుడు తన యజమానునికంటె గొప్పవాడు కాడు, పంపబడినవాడు తన్ను పంపినవానికంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 13:15, 16).

ఈ వివరణ లూకా వివరణతో సరిపోయినది:

> "గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండువాడే గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను" (లూకా 22:27).

ఈ రెండు వాక్యముల పోలికల అనుగుణ్యతను ఆధారము చేసుకొని, లూకా మరియు యోహాను ఇద్దరు ఒకే సందర్భమును గూర్చి చర్చించుచున్నారని అనుకొనవచ్చును. గొప్పవాడెవడని యేసు నోటితో చెప్పుటయే గాక అపొస్తలుల పాదములను వినయముగా కడుగుటలో ఉదహరించారు.[11]

దీనిని చేయుటకు కొంచెము ముందుగా, అపొస్తలులలో ఒకడు ఆయనను పట్టిస్తాడని యేసు ముందుగానే తెలుసుకొనెను:

> "నిర్ణయింపబడిన ప్రకారము మనుష్యకుమారుడు పోవుచున్నాడు గాని ఆయన ఎవరిచేత అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమయని చెప్పెను. వారు - ఈ పనిని చేయబోవువాడెవరో అని తమలోతాము అడుగుకొనసాగిరి (లూకా 22:22, 23).

పేతురు, యోహాను తరువాత కూర్చుండి, ఎవరు ఈ పనిని చేస్తారని యేసును అడిగెను. ఆయనను పట్టించువాడని సూచించుటకు ఒక రొట్టెముక్క యూదాకు యేసు ఇచ్చెను, సాతాను అతనిలో ప్రవేశించెను, యూదుల అధికారులకు యేసును పట్టించుటకు యూదా ఆ రాత్రి బయటకు వెళ్ళిపోయెను (యోహాను 13:21-30).

## సారంశము

సంఘమునకు ప్రభువు రాత్రి భోజనము ఒక గొప్ప సంగతి. ప్రభువు రాత్రి భోజనము ద్వార ఆయనను వెంబడించువారికి ఆయన భౌతికముగా మానవ చరిత్రలోనికి ప్రవేశించి ఆయన లోక పాపముకొరకు మరణించెనని జ్ఞాపకముగా కన్పించే ఒక విధానమైయుండెను. ఆయన ప్రభువు రాత్రి భోజనమును ప్రతివారము భుజించుటవలన, సంఘ సభ్యులుగా, ఆయన మన పాపముల కొరకు మరణించెనని తిరిగి లేచెనని, ఆయన ప్రసిద్ధిగాంచిన

రాకడయందు విశ్వాసముంచుతాము. ఆయన తిరిగి వచ్చువరకు క్రైస్తవులు ప్రభువు రాత్రి భోజనమును ఆచరించవలసిన వారైయున్నారు (1 కొరింథీయులకు 11:26).

---

సూచనలు

[1]చదువు నిర్గమకాండము 12:17, 18; 13:4–7; 34:18. [2]Emmett Russell, "Hour," *The New International Dictionary of the Bible,* ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1987), 453. [3]Marvin R. Wilson, "Passover," *The International Standard Bible Encyclopedia,* ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:677-78. [4]Robert L. Thomas, ed., *A Harmony of the Gospels with Explanations and Essays, Using the Text of the New American Standard Bible* (Chicago: Moody Press, 1978), 322. [5]William Hendriksen, *Expostion of the Gospel According to Luke,* New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1978), 954. [6]Wilson, 677. [7]Ibid., 678. [8]Thomas, 213. [9]Hendriksen, 954. [10]J. Reiling and J. L. Swellengrebel, *A Translator's Handbook on the Gospel of Luke* (New York: United Bible Societies, 1971), 686. పస్కా పండుగ రోజున ప్రధాన పాత్రలోని దానిని వారివారి పాత్రలలోనికి పోసిన తరువాత అందరు ఒకేసారి త్రాగుట యూదులలోని వాడుక. యేసు మరియు ఆయన అపొస్తలులు అదే వాడుకను అనుసరించి ఉండొచ్చు.

[11]ఈ కాళ్ళు కడగడమనేది ఒక భాద్యతా కార్యక్రమముగా గాక వినయమైన సేవని బోధిస్తుంది. తదితర క్రొత్త నిబంధన వాక్య భాగాలు వినయముతోకూడిన సేవను తెలియజేస్తున్నాయి (లూకా 7:38–44; 1 తిమోతి 5:10), ఇది ఆరాధనా కార్యక్రమంలో భాగం కాదు. పాత నిబంధనలో గృహములో మురికి పాదములను కడుగుకొనుటకు ఉద్దేశించినది (ఆదికాండము 18:4; 19:2; 24:32; 43:24; న్యాయాధిపతులు 19:21; 1 సమూయేలు 25:41; 2 సమూయేలు 11:8; పరమగీతములు 5:3) లేక పరిశుద్ధ స్థలములోనికి యాజకులు సేవ చేయుటకు ప్రవేశించుటకు ముందు వారి పాదములను కడుగుకొనుటకు సంబంధించినది (నిర్గమకాండము 30:19–21; 40:30, 31).

## కాలక్రమం: యూదుల కాలము రోమీయుల కాలముతో పోల్చబడును

పస్కాపండుగ ఆచరణనుండి మరియు ప్రభువు రాత్రి భోజనము స్థాపన యేసు సిలువపై మరణించువరకు ఈ క్రింది కాలముల పొందికయైయున్నది:

| *యూదుల కాలము* | | *రోమా కాలము* |
|---|---|---|
| | **పస్కాపండుగ మరియు ప్రభువు రాత్రి భోజనము** | |
| (మత్తయి 26:20; మార్కు 14:17)<br>శుక్రవారము ఉదయమున | "సాయంకాలము" | గురువారము, 6 గంటల తర్వాత |
| | **యేసు విచారణ సమాప్తము** | |
| శుక్రవారము, ఉదయం | | (యోహాను 19:14)<br>శుక్రవారము, ఉదయం 6 గంటలు |
| | **యేసు సిలువేయబడుట** | |
| (మార్కు 15:25)<br>శుక్రవారము, 3వ గంట (ఉదయం) | | శుక్రవారము, ఉదయం 9 గంటలు |
| | **3 గంటలు చీకటి** | |
| (మత్తయి 27:45; మార్కు 15:33; లూకా 23:44)<br>శుక్రవారము ప్రారంభము, 6వ గంట<br>శుక్రవారము ముగింపు, 9వ గంట | | శుక్రవారము, మధ్యాహ్నం 12 గంటలు<br>శుక్రవారము, సాయంత్రం 3 గంటలు |